క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



మహాముత్తారం: మండలంలోని మాదారం గ్రామంలో టీపీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య ఆధ్వర్యంలో సోమవారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సకినాల అరవింద్, ఉపాధ్యక్షులుగా బోద దేవేందర్, తమ్మిడి రాకేష్, ప్రధాన కార్యదర్శులుగా కుర్రి నూతనప్రసాద్, బచ్చల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా మేడిపల్లి శ్రీనివాస్, తగినేని రాజేష్, కోశాధికారిగా బెల్లంకొండ రాకేష్, సింగనవేన స్వామి, ప్రచార కార్యదర్శిగా పెరుమాండ్ల సురేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

మండల కమిటీ..

మంగపేట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం మండల కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాజమల్లు నేతృత్వంలో జిల్లా అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షతన ఎన్నికను చేపట్టారు. అధ్యక్షుడిగా సాంబశివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సప్పిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కొండగొర్ల రాంబాబు, గోమాస చంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా రామటెంకి సందీప్, కోశాధికారిగా శ్రీను, సంయుక్త కార్యాదర్శులుగా కావేరి నారాయణ, కొండగొర్ల ఉపేందర్, ప్రచార కార్యదర్శిగా కావేరి సునీల్, కార్యదర్శిగా జాడి నర్సింహారావు, యూత్ అధ్యక్షుడిగా రమేశ్‌ను ఎన్నుకున్నారు. నాయకులు చంద్రబాబు, పోశయ్య, లక్ష్మీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్, రాంబాబు, దుర్గం రాజు, దీగొండ నర్సింహారావు, రాంబాబు, దుర్గారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ..

మల్హర్: మండలంలోని కొయ్యూరు అటవీ ప్రాంతంలోని నైన గుహల దేవాలయ నూతన కమిటీని సోమవారం నియమించారు. గౌరవ అధ్యక్షులుగా సిద్ది లింగమూర్తి, శనిగారపు రమేష్, అధ్యక్షుడిగా గద్దం లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, నార రాజసమ్మయ్యలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఏవీఎస్‌పీ జిల్లా కమిటీ..

ఏటూరునాగారం: మండల కేంద్రంలో సోమవారం ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్(ఏవీఎస్‌పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వర్ రావు అధ్యక్షతన జిల్లా కమిటీ ఎన్నికను నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలుగా కొప్పుల సరిత, ప్రధాన కార్యదర్శిగా పాయం అనిత, ఉపాధ్యక్షులుగా వెట్టి సారయ్య, కార్యదర్శిగా వెట్టి సందీప్, సహాయ కార్యదర్శిగా చింత సునీత, కోశాధికారిగా తల్లాడి విజయ, సహాయ కోశాధికారిగా కొప్పుల నవీన్ ఎన్నుకున్నట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీకాంత్

ఏటూరునాగారం: తెలంగాణ నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం జి ల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంకరాజుపల్లి గ్రా మానికి చెందిన దుర్గం లక్ష్మీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు యస్కూరి రాజమల్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాజమల్లుకు, జాతీయ అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్‌కు లక్ష్మీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధాశ్రమానికి విరాళం



మల్హర్: మంచిర్యాల జిల్లా సీసీ కాలనీకి చెందిన శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమానికి మండల కేంద్రం తాడిచర్ల గ్రామానికి చెందిన శ్రీసాయి వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సోమవారం విరాళం అందజేశారు. విద్యార్థులు ఇంటింటా తిరుగుతూ రూ.8,116 విరాళాలు సేకరించి కరస్పాండెంట్ వీరమనేని సంపత్‌రావుతో కలిసి ఆశ్రమ జాయింట్ సెక్రటరీ వాసుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, సుమాంజలి తదితరులు పాల్గొన్నారు.

సాయం అందించడం అభినందనీయం

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని కొౌట్టి వాయి, లింగాల, కొత్తూరు, కాటాపూర్, నాంపెల్లి గ్రామాల్లోని వితంతువులకు గ్రేస్ సర్వీస్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ చేతుల మీదుగా బియ్యం, చీరలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని వితంతువులను గుర్తించి సాయం అందించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో మరింత మంది పేదలకు అందించాలని కోరారు.

భూపాలపల్లి అర్బన్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రాజ్‌కుమార్



చిట్యాల: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ



కాటారం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు



మహాత్ముడి జీవితం స్ఫూర్తిదాయకం

కాటారం: దేశ స్వాతంత్య్రం కోసం ఎనలేని కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం తరతాలకు స్ఫూర్తిదాయకం అని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గాంధీ బాట ఆదర్శనీయం అని, ఆయన ఆశయాలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఎంపీటీసీలు మహేశ్ రవీందర్‌రావు, జాడి మహేశ్వరీ, ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచ్ అంగజాల అశోక్, రఘురాంలు, ఏపీఓ వెంకన్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంతికుమార్, సుగుణ, వెంకటేష్, రామచందర్, సతీష్ పాల్గొన్నారు.

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వాసవీ క్లబ్, వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి ఎంపీడీఓ నర్సింహామూర్తి, సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, వాసవీ క్లబ్, వైశ్య సంఘం సభ్యులు కుక్కడపు అశోక్, కుక్కడపు వెంకటేశ్వర్లు, ఎల్లూరి శ్రీనివాస్, బెజ్జం సతీష్, రేపాల హరీష్, ఒల్లాల రమేశ్, వారణాసి హరిప్రసాద్, యాంసాని రవిచంద్ర, కృష్ణమూర్తి, వీరయ్య, నాగోతూ మణిసాయి పాల్గొన్నారు.



మహదేవపూర్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాణిబాయి

చిట్యాల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామయ్య మాట్లాడుతూ.. గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, ఏపీఓ హలీమ్ పాషా, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో నిర్వహించిన మహాత్మగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఎంపీపీ రాణిబాయి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాబు, ఉప సర్పంచ్ సల్మాన్, మాజీ కాళేశ్వర దేవస్థాన చైర్మన్ గుడాల కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వామన్ రావు, రామారావు, దేవేందర్, గీతాబాయి, రమేష్, ప్రభాకర్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ నర్సింహామూర్తి



రేగొండ మండలం రామన్నగూడెం తండాలో..

టేకుమట్ల(రేగొండ): మహాత్మగాంధీ దేశానికి దిక్సూచి అని రేగొండ మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలో మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, యువజన సంఘాల నాయకులు బానోతు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మురళిని అరెస్టు చేయడం సరికాదు

భూపాలపల్లి రూరల్: సోషల్ డెమోక్రాటిక్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని రైతు స్వరాజ్యవేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు సరిపోను డబుల్ బెడ్‌రూంలు నిర్మించలేదని, అక్కడక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూంలను పేదలకు అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యం అన్నారు. డబుల్ బెడ్‌రూంలు పేదలకు అందించాలని ప్రశ్నించిన మురళిని అరెస్టు చేయడాన్ని స్వరాజ్యవేదిక ఖండిస్తుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు.

నియామకం



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

కాటారం: బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మండల ఉపాధ్యక్షులుగా గారెపల్లికి చెందిన ముక్తి తిరుపతి, చింతకానికి చెందిన చకినాల రాజయ్యను నియమించినట్లు యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆదేశాల మేరకు ఇరువురి నియామకం చేపట్టినట్లు తెలుపాలి. ఈ మేరకు బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు జక్కు రాకేశ్, కిరణ్ నియామకపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన నాయకులకు తిరుపతి, రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

బస్టాండ్ స్థల పరిశీలన

కాటారం: మండల కేంద్రంలోని మహదేవపూర్ వైపు గల బస్టాండ్ స్థలాన్ని ఆర్టీసీ కరీంనగర్ డిప్యూటీ ఆర్ఎం చందర్‌రావు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి రవీందర్ సోమవారం పరిశీలించారు. గతంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం బొప్పారం గ్రామానికి చెందిన పలువురు భూమిని విరాళంగా ఇచ్చారు. దీంతో బస్టాండ్ నిర్మాణం చేపట్టినప్పటికీ ఏళ్ల తరబడి వినియోగంలోకి రాలేదు. సదరు విరాళంగా ఇచ్చిన వారు భూమిని తిరిగి వారి స్వాధీనంలోకి తీసుకొని బస్టాండ్‌ను కూల్చివేసి కంచె ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు కోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆర్టీసీ అధికారులు సదరు భూమిలో తాత్కాలికంగా బస్టాండ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా భూయజమానికి సంబంధించిన వారు అడ్డుకున్నారు. కాగా ఆర్టీసీ అధికారులు బస్టాండ్ స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ స్థలంలో బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు బస్సులు తిరిగేలా చూడాలని డీఎంలను ఆదేశించారు. డిప్యూటీ ఆర్ఎం వెంట మంథని, భూపాలపల్లి డీఎంలు శ్రీనివాస్, ప్రతిమారెడ్డి, డీఈ వెంకటేశ్వర్ రావు, ఏఈ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీధర్ ఉన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పాలకుల వైఫల్యాలను ఎండగట్టాలి

భూపాలపల్లి రూరల్: కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎండగట్టాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. నియోజవర్గంలో నిర్వహిస్తున్న హాథ్‌సే హాథ్ జోడోయాత్ర సోమవారం నాటికి ఐదవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాలనీల్లో కరపత్రాలు అందించారు. ఆయా వార్డులో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో జోడో యాత్ర ముగింపు సందర్భంగా సుభాష్‌కాలనీలో బేతస్థ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమాలో పార్టీ టీపీసీసీ సభ్యుడు మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, 17వ వార్డు ఇన్‌చార్జ్ పృధ్వీ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఐఎన్‌టీయూసీ నాయకుడు జోగ బుచ్చయ్య, సంపత్‌రావు, అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న నాయకులు

డిమాండ్లు నెరవేర్చాలని వినతి

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో డీడీ పోచంకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలబై ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులు అనారోగ్యం బారిన పడి మృత్యువాత పడుతున్నారు. అలాంటి కుటుంబాల్లోని ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ లేకుండా గిరిజన విద్యార్థులకు సేవలు చేస్తున్న కార్మికులను గుర్తించాలన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్‌ను కూడా బాధిత కుటుంబానికి ఇప్పించాలన్నారు. సూర్య తేజ, సాంబయ్య, సులోచన, నాగరాణి ఉన్నారు.

లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని పస్రా జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా కష్టపడాలని సూచించారు. సామాజిక వేత్త దొంతి విజేందర్‌రెడ్డి, రాహుల్‌నాయక్, సక్రు, సమ్మయ్య, సోమేశ్వర్, నర్సయ్య, కనకయ్య పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావాలని ప్రార్థన

కాటారం: రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటూ మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లింలు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ప్రార్థనలు చేసినట్లు అజీజ్ తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర విజయవంతంగా పూర్తి కావడం సంతోషకరమన్నారు. దేశప్రజలు కాంగ్రెస్, రాహుల్ పాలన కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ మిర్జా సిద్దిక్, ఎస్‌కే బాజీ, యాకూబ్, ఖలీల్, ఇస్మాయిల్, ఖయ్యుం తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న అజీజ్, ముస్లింలు

కుష్ఠు వ్యాధిని నిర్మూలిద్దాం..

టేకుమట్ల: సమూలంగా కుష్ఠువ్యాధిని నిర్మూలిద్దామని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో జాతీయ కుష్ఠువ్యాధి ప్రచార కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిబ్రవరి 13 వరకు జరిగే కార్యక్రమంలో కుష్ఠు వ్యాధి గత చరిత్రను మార్చేద్దామనే నినాదంతో పని చేద్దామని అన్నారు. కుష్ఠువ్యాధికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తున్నారని, వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లని మచ్చలు, స్పర్శలేని మచ్చలు కుష్ఠువ్యాధి లక్షణాలని, ఎవరికైనా అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అనంతరం కుష్ఠువ్యాధి నిర్మూళనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ సంగీత రాణీ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డిరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మియాపురం జగన్నాథం, ఉపాధ్యాయులు జయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలో కుష్ఠు వ్యాధి ఆనవాళ్లు లేకుండా తరిమేయాలని మండల ప్రాథమిక కేంద్రం వైద్యురాలు నాగరాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు నాగరాణి మాట్లాడుతూ.. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు స్పర్శ కుష్ఠు వ్యాధి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో కుష్ఠు నివారణ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంధ్యారాణి, సీహెచ్ఓ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఎన్ఎం శ్రీలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగపేట: కుష్ఠువ్యాధిని తరిమేద్దామని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీలో జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా లెప్రసీపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యమున మాట్లాడుతూ.. ఆయా సబ్‌సెంటర్ల పరిధిలోని గ్రామాల్లో ఫిబ్రవరి 13 వరకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులను కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి వివక్ష చూపకుండా వారికి ప్రేమతో చికిత్స అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేణు, పీహెచ్ఎన్ శైలజ, హెచ్‌వి ముత్తమ్మ, అంగన్‌వాడీ టీచర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టేకుమట్ల: ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది



మంగపేట: సబ్‌సెంటర్‌లో..

పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న రఘువరణ్

మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చేపడుతున్న మనఊరు–మనబడి పనులను జెడ్పీసీఈఓ రఘువరణ్ సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీఓ శంకర్, ఈజీఎస్ ఏపీఓ రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీరాజ్ ఏఈ రవీందర్, సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎరువు బస్తాల పంపిణీ

కన్నాయిగూడెం: మండలంలోని తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట, గంగారంతో పా టు పలు గ్రామాల్లోని రైతులకు పోలీసులు ఎ రువుల బస్తాలు, వ్యవసాయ పనిముట్లు పంపి ణీ చేశారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి అట్టెం దేవేందర్ ఇటీవల అనారోగ్యతో మృతిచెందాడు. దీంతో బాధి కుటుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సంపత్, మండల ఇన్‌చార్జ్ దుర్గం తిరుపతి, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా యువభారత్ యూత్ సభ్యులు పరామర్శించి రూ.9వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఆర్గనైజర్ హట్కర్ దేవ్‌సింగ్, అధ్యక్షుడు నితీష్, కమిటీ సభ్యులు రాజబాపు, సంపత్, శ్రీకాంత్, రాజు, కిరణ్, రమేష్, రాకేష్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేసిన సునీల్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న జక్కు రాకేశ్



గోవిందరావుపేట మండలం సంద్రగూడెంలో..

కాటారం: మండలంలోని ఎర్రగుంటపల్లికి చెందిన గౌరోజు శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు జక్కు రాకేశ్ సోమవారం పరామర్శించారు. మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వంగల రాజేంద్రాచారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటస్వామి, లక్ష్మారెడ్డి, వంశీ, రాజయ్య, కుమార్, తిరుపతి, రాజబాబు తదితరులు ఉన్నారు.

ములుగు రూరల్: మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన యాట కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ములుగు, భూపాలపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం పరామర్శించారు. అనంతరం సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేయూత నందించారు. ఆమె వెంట సర్వర్ ట్రస్టు సభ్యులు ఉన్నారు.



రాయినిగూడెంలో నివాళులర్పిస్తున్న తస్లీమా

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలంలోని సంద్రగూడెం గ్రామానికి చెందిన జరుపుల సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ సోమవారం పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహనాయక్, స్వాతి, ఆదిరెడ్డి, మోహన్, భాస్కర్, ముత్తయ్య ఉన్నారు.